పెదపట్నం లంక హైస్కూల్‌కు బెంచీల బహూకరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

హైస్కూల్ అందజేసిన డ్యూయల్ డెస్కులు

పెదపట్నం లంక హైస్కూల్‌కు హైదరాబాద్ కి చెందిన పీపుల్స్ ప్రైమ్ వరల్డ్ ప్రయివేటు లిమిటెడ్ అధినేత ఆలేటి రవికుమార్ ఆధ్వర్యంలో రూ.90 వేలు విలువైన బెంచీలను బహూకరించారు. స్థాని కులు బొరుసు భూషణం, కొల్లా స్వామినాయుడు ద్వారా గురువారం సర్పంచ్ సుందరనేడి రాజేష్ కుమార్ సమక్షంలో బెంచీలను గురువారం హెచ్‌ఎంకు అందజేశారు. దాతను సర్పంచ్‌తో పాటు ఎంపిటిసి కొమ్ముల జంగమయ్య, ఎస్‌ఎంసి చైర్మన్ ముత్యాల వీర వెంకట సత్యనారాయణ, పినిశెట్టి వీర వెంకట సత్యనారాయణమూర్తి, హెచ్‌ఎం కొండేపూడి హరినాథ్ అభినందించారు.

బ్యాంకర్ల భాగస్వామ్యంతోనే ఆర్థిక ప్రగతి

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

సమావేశంలో లీడ్ బ్యాంక్ అధికారులతో కలిసి బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్థిక ప్రగతికి, ప్రజా సంక్షేమానికి బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 3వ త్రైమాసానికి సంబంధించి జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలకు ఎక్కువగా నిధులు కేటాయిస్తూ బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాల న్నారు.ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రాయో జిత పథకాలను సఫలీ కృతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమ న్నారు. రుణ ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకోనేందుకు కృషి చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద పురోగతిని పరిశీలిస్తే వ్య వసాయ రంగానికి సంబంధించి మూడు కేటగిరీలలో రైతు రుణ లక్ష్యం రూ.9,903 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.6,607.22 కోట్లు అందించి 66.71 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు ఎంఎస్‌ఎంఇ రంగానికి 1,749 మంది పారిశ్రామి కవేత్తలకు రూ.1,571.09 కోట్లు అందించి 89.82 శాతం రుణ లక్ష్యాలను సాధించి నట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్య రంగాలకు రూ.14,259 మందికి గాను రూ.10.265 కోట్లు, అందించి 72 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలి పారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 695 యూనిట్లకుగాను సబ్సిడీగా రూ.1,101 కోట్లు, బ్యాంకు రుణంగా రూ. 1,191 కోట్లకు సభ్యుల అను మతితో ఆమోదం తెలిపార న్నారు. బిసి కార్పొరేషన్కు స్వయం ఉపాధి కార్యక్రమాలకుగాను ఓబిఎంఎంఎస్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసు కున్న 1,275 యూనిట్ల మంజూరుకు రూ.24.52 కోట్లుతో ఆమోదం తెలిపారు. అదేవిధంగా కాపు, కమ్మ, రెడ్డి ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కార్పొ రేషన్లకు సంబంధించి 879 యూనిట్లకుగాను రూ.27 కోట్లు రుణాలుగా మంజూరుకు ఆమోదం తెలిపారు. జనరిక్ ఫార్మా సిటికల్ పథకాలకు సం బంధించి 53 యూనిట్లకుగాను రూ.4.24 కోట్లు, గ్రూపు పథకా లకు గాను కాపు కార్పొ రేషన్ కింద 8 యూనిట్లకు రూ.2 కోట్లు మంజూరుకు ఆమోదం తెలిపారు. జిల్లాలో కొబ్బరి ముడి సరుకు ఆధారిత పరిశ్రమ స్థాపనకై ఇతోధికంగా రుణాలు వివిధ పథకాల ద్వారా కల్పించి స్థానిక ప్రజానీకం జీవనోపాదులను మెరుగుపరిచే దిశగా అధికారులు బ్యాంకర్లు పూర్తి సమ న్వయం వహించాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు మల్కిపురం మామిడికుదురు మండలాల్లో చేపట్టిన వివిధ కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల ప్రతిపాదన లను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీర ప్రాంత 75 ఆవాసాలకు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఆవాసానికి ఒక్కొక్క సూర్య ఘర్ యూనిట్ యుపిఎస్‌తో ఏర్పాటు చేసేందుకు నాబార్డ్ గ్రాండ్ మంజూరు చేయాలని అదేవిధంగా యూనిట్ల ఏర్పాటుకు ఏపీ ట్రాన్స్‌కో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదే శించారు. ముందుగా పల్లిపాలెం గ్రామంలో సూర్య ఘర్ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభిం చాలని ఆదేశించారు. ప్రాధాన్యేతర రంగాలకు లక్ష్యాలు మేరకు రుణ ప్రణాళికలో పొందు పరిచి రుణాలు కల్పించాలని పూర్తి స్థాయిలో రుణ లక్ష్యాలను చేరుకొ నేందుకు బ్యాంకర్లు జిల్లా అధికారులు, సమన్వ యంతో వ్యవహరించా లని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు దిశగా ప్రోత్స హించడంలో భాగస్వా ములు కావాలని కోరారు. ప్రధాన మంత్రి ఉపాది కల్పన కార్యక్రమం, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిది, ఏపీ టిడ్కో పీఎంఎవై, రుణాల కల్పన ఆర్థిక అక్షరాస్యత పెంపుదల తదితరాలపైనా సమా వేశంలో సమీక్షిం చారు. బ్యాంకింగ్ రంగ సేవల ద్వారా ఆర్థిక చేయూత అన్ని రంగాలకు అందిం చాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల రుణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధుల అధికారులతోకలెక్టర్ సమీక్షిం చారు.తొలుతగా జిల్లా లీడ్ బ్యాంకు పి.కేశవ వర్మ డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశంకు సంబం ధించిన గత సమావేశపు యూనిట్స్ పై తీసుకున్న చర్యలను అజెండా, వివరాలను కలెక్టర్‌కు వివరించారు. భారతీయ లఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు రూపొందించిన మార్గదర్శి బుక్ లెట్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్‌బిఐ మేనేజర్ నవీన్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ సాయి మనోహర్, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ స్వామి నాయుడు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.కేశవ వర్మ, డిఆర్‌డిఎ పీడీ శివశంకర ప్రసాద్, వ్యవసాయ అధికారి కాకి నాగేశ్వరరావు, ట్రాన్స్ కో ఎస్ఇ ఎస్ రాజ బాబు, సిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పశు సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - రావులపాలెం

పాడి రైతులకు ఉచితంగా మందు అందజేస్తున్న ఎంఎల్ఎ బండారు

రాష్ట్రంలో పశుగణాభివద్ధి చేయడంలో భాగంగా ఎన్‌డిఎ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మండల పరిధి పొడగట్లపల్లి పశు వైద్యశాల వద్ద సర్పంచ్ గంధం దేవి అధ్యక్షతన ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఎల్ఎ సత్యా నందరావు, డిఎహెచ్ఒ డాక్టర్ కె.వెంకట్రావు, జడ్‌పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. తొలుత ఎంఎల్ఎ పశువైద్యాధికారులు ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో ఈనెల 21 నుంచి 30 వరకు రాష్ట్ర ప్రభుత్వం పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు వైద్య సేవలు, మందులు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారని దీనిని పాడిరైతులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. స్థలదాత అల్లూరి శ్రీరంగరాజు సహ కారంతో పశువుల ఆసుపత్రి, ఉన్నత పాఠశాల నిర్మించా మన్నారు. పశువుల ఆసు పత్రి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని అన్నారు. పలువురు పాడి రైతులు పశువులకు సంబంధించి అన్ని మందులు అందుబాటులో ఉండుట లేదని వైద్యులను అడుగుతుంటే స్టాక్ లేదని చెప్పడం తో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని ఎంఎల్ఎకు విన్నవించారు. ఎంఎల్ఎ స్పందించి పశువులకు సంభందించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాడి రైతులకు రూ.50 వేలు విలువచేసే మినరల్ మిక్చర్, కాల్షియం టానిక్స్, పలు రకాల మందులను 128 పశువులకు ఎంఎల్ఎ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభి రామారావు, మైగాపుల గురవయ్య నాయుడు, కొవ్వూరి కృష్ణారెడ్డి, అల్లూరి పెద కృష్ణంరాజు, గోపిశెట్టి సత్తిపండు, బండారు శ్రీనివాస్, వీటి రాజు, ఎంపిటిసి సభ్యులు సఖినాల నాగజ్యోతి, కలిగినీడి సత్యవతి, ఎంపిడిఒ ఇ. మహేశ్వరరావు, కార్యదర్శి శుభాకర్, పశువైద్యాధికారి మోటూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సమావేశం లో మాట్లాడుతున్న రమ్య ప్రసన్న

ఉద్యోగుల బిల్లుల మంజూరు, ఖర్చు విషయంలో ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని రాష్ట్ర పిఎఫ్ఎంఎస్ ఎఎం నేతల రమ్యప్రసన్న సూచించారు. స్థానిక ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆడిటోరియం హాలు నందు డిఇఒడాక్టర్ షేక్ సలీం భాషా అధ్యక్షతన సమగ్ర శిక్షా ఐటీ సిబ్బంది, మండల స్థాయిల అకౌంటెంట్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు గురువారం రెండు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. సమగ్ర శిక్షా ఫైనాన్స్ అండ్ అకౌంట్ ఆఫీసర్ జి.ప్రవీణ్‌కుమార్, రమ్య ప్రసన్న ముఖ్య అతిదులుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రమ్యప్రసన్న మాట్లాడుతూ ప్రతి నెలా వివిధ అభివృద్ధి, సేవా కార్యక్రమాలతో పాటుగా, ఉద్యో గుల జీత భత్యాలకు ప్రభుత్వం నుంచి విడుదలవుతున్న నిధులను సక్రమంగా, సమర్ధవంతంగా వినియోగించు కోవాలని, ఆర్థిక క్రమ శిక్షణ పాటించకుంటే ఆర్థిక వ్యవస్థపై పెనుభారం పడుతుందన్నారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి నెలా సమగ్ర శిక్షా ద్వారా జిల్లాలో ఉన్న మండల స్థాయి, సమగ్ర శిక్షా సిబ్బందికి జీత భత్యాలతో పాటు, స్కూల్, ఎమ్ఆర్‌సి, సమగ్ర పథకాల కు రూ.కోట్లు ప్రభుత్వం మంజూరు చేస్తుంద న్నారు. ఈ నిధులను ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ నిధులను వెచ్చించాలన్నారు. అనంతరం రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన ఎఎంలు ధూళిపూడి మనోహరి, పాండ్రంకి రవికుమార్‌లు పలు అంశాలపై శిక్షణ నిచ్చారు. ఉత్తమ సేవలందిస్తున్న కాకినాడ జిల్లా సిస్ట మ్ అనలిస్ట్ సత్య శిరోమణిని సత్కరించారు. ఈ కార్య క్రమంలో కాకినాడ ఎఫ్ఎఒ వారణాశి పద్మావతి, సమ గ్ర శిక్షా ఎపిఒ డాక్టర్ ఎంఎకె బీమారావు, ఐఈ కోఆర్డి నేటర్ ఎంవివి సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించలేదని విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక మున్సిపాలిటీలో ఉన్న క్లాప్ టిప్పర్ ఆటో డ్రైవర్లకు మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో గత మూడు రోజుల నుంచి విధులు బహిష్కరించారు. అమలాపురం పట్టణంలో ఒకేసారి 15 టిప్పర్లు నిలుపుదల అవటంతో శానిటేషన్ వర్క్ అంతంత మాత్రంగా జరుగుతోంది. అయినప్పటికీ ఇప్పటివరకు డ్రైవర్ల వేతనాల బకాయిల గురించి అధికారులు స్పందించ లేదు. దీంతో వేతనాలు చెల్లించే వరకు వాహనాలను తీసే ప్రసక్తే లేదనీ క్లాప్ టిప్పర్ ఆటో డ్రైవర్లు అల్టిమేటం జారీ చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం మాట్లాడుతూ జీతాలు లేకపోవడంతో కరెంటు బిల్లులు, నిత్యావస వస్తువులను అప్పులు చేసి కొనుక్కొనే పరిస్థితికి వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించిన వేతనాలు చెల్లించక పోతే ఈ పోరాటం ఉధృతం చేసి ధర్నా కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. వీరికి మద్దతుగా ఎపి మున్సిపల్ వర్కర్ల యూనియన్ సంఘీ భావం తెలిపింది.

విద్యుత్ అంతరాయాలు నివారించాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

వినతి అందజేస్తున్న దుర్గారావు

మండపేట మండలంలోని ఏడిద విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ఆలమూరు సబ్ స్టేషన్ కి వచ్చే లైన్లలో విద్యుత్ అంతరాయాలు నివారించాలని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ వైట్ల కనకదుర్గారావు అన్నారు. ఈ మేరకు ఆయన ఆలమూరు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంటిబాబు ఆధ్వర్యంలో సభ్యులతో కలసి వెళ్లి మండపేట ఎడిఇ కార్యాలయం వద్ద గురువారం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గత 40 ఏళ్ల క్రితం ఏడిద 132 కెవిఎ నుండి ఆలమూరు సబ్ స్టేషన్ కి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం ఆ లైన్లు పాడై తరచు విద్యుత్ అంతరాయాలు ఏర్పడడంతో ఇండస్ట్రియల్ గా మిల్లులు నిర్వహణకు కష్టంగా ఉందన్నారు. అయితే ప్రస్తుత వరి సాగులో దాల్వా పంట ఉందన్నారు. రైతులకు పంట చేతికి వచ్చిన వెంటనే ఈ ఏడాది వేసవిలో లైన్లో నిర్మాణానికి అనువుగా ఉంటుందన్నారు. ఆ సమయంలో నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి అంతరాయాల నివారణకు వేగంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు. దీనిపై విద్యుత్ అధికారులు సానుకూలంగా స్పందించారని చర్యలు చేపడతామన్నారని వారు తెలిపారన్నారు. కార్యక్రమంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక సిజిఆర్ఎఫ్ చైర్మన్ డి.సత్యనారాయణ, సిజిఆర్ఎఫ్ కార్యదర్శి ఎన్.మురళీకృష్ణ, సాంకేతిక సభ్యులు ఎన్.ఎం.మణి, ఆర్థిక సభ్యులు షేక్ బాబర్, విద్యుత్ శాఖ సిబ్బంది, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

స్థానిక 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ భీమనపల్లి ఫీడర్ పరిధిలో శుక్రవారం మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఇఇ ఎం.రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమనపల్లి ఫీడర్ విద్యుత్ లైన్లలో చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర మరమ్మతుల చేపడతారన్నారు. ఈ కారణంగా ఉప్పలగుప్తం, గొల్లవిల్లి, భట్లుపాలెం, సూదాపాలెం, మంచెంవారి పాలెం, గంధంవారి పాలెం, నంవరం, భీమనపల్లి, విలసవిల్లి, సింగరాయపాలెం గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

గంగలకుర్రు అగ్రహారం హైస్కూల్లో నేతాజీ జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆజాద్ హింద్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అంబాజీపేట: గంగలకుర్రు అగ్రహారం హైస్కూల్లో సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జిఎస్‌హెచ్.రాజశేఖర్, ఉపాధ్యాయులు ఎ. శశికుమార్, పి.సూర్య చంద్రరావు, ఎంఎస్ఎస్ కుమారి, బల్ల శ్రీనివాసు, శ్యాంప్రసాద్, అరుణ్ కుమార్, ప్రసాద్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. **మండపేట:** స్థానిక సంగమేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాలలోగురువారం నేతాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు ముత్యాల మాణిక్యాంబ, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని అమలాపురంలో స్థానిక సూర్యనగర్ గోపాల కృష్ణ గోఖలే పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాల ఆవ రణలో డాక్టర్ రాయుడు కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ చక్రవర్తి సివి.సర్వేశ్వర శర్మ, హైకోర్టు న్యాయవాది ముషిణి రామ కష్ణా రావు ముఖ్య అతిథిలుగా, ప్రత్యేక ఆహ్వానితులుగా సాకుర్రు మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ వైస్ ప్రెసిడెంట్ కరాటం ప్రవీణ్ డాక్టర్ రాయుడు శ్రీ రామ చంద్రమూర్తి, పాఠశాల హెచ్ఎంఎస్.గంగరాజు, విద్యాకమిటీ చైర్మన్, సహో పాధ్యాయులు బి.చంద్ర కళ, ఎస్ఎన్.మహాలక్ష్మి, వివిఎన్‌విడి.లక్ష్మి,ఎస్. పద్మావతి, ఏ.రత్న కుమారి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కరాటం ప్రవీణ్ పిల్లలకి స్వీట్లు పంచి పెట్టారు. **మామిడికుదురు:** నగరంలో ముస్లిం పాఠశాలలో ఉపాధ్యాయులు మాగాపు విజయ వెంకట దుర్గారావు, నక్కా పట్టాభి రామ్ లు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం మామిడికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఉపాధ్యాయులు నేతాజీ చిత్రపటాన్ని బహుకరించారు.**రామచంద్రపురం:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ద్రాక్షారామ లోని బోసు బొమ్మ సెంటర్ వద్ద నిర్వహించారు. ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ నేతాజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యక్షులు. గంపల సోమసుందరం, కార్యదర్శికొసనా మోతిలాల్, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, న్యాయవాది మాగాపు అమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో మాట్లాడుతున్న డాక్టర్ రాయుడు

మండపేటలో నేతాజీ చిత్రపటం వద్ద విద్యార్థుల నివాళి

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్ఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు

7న మహాప్రదర్శన విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఫిబ్రవరి 7న హైదరా బాద్‌లో వచ్చే నెల 7న నిర్వహించే లక్షల డప్పులు, వేల గొంతులు మహా ప్రదర్శనను విజవంతం చేయాలని ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి నూటికుర్తి సత్యనారాయణ పిలుపునిచ్చారు. రోళ్లపాలెంలో ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సవరపు భైరవమూర్తి అధ్యక్షతన గురువారం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుమర్తి మోహన్, నాయకులు ఆకుమర్తి ఆశీర్వాదం, చుట్టుగుళ్ళ నీలకంఠ, లుటుకుర్తి చిన్న, శేట్టెం శ్రీను, ఖండవల్లి ఏలియా, ఉందుర్తి కిషోర్, చేట్ల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించేందుకు కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు సాగునీటి సంఘం పరిధిలో చివరి భూమికి సైతం సాగు నీరు అందించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని ఆ సంఘ అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. జొన్నాడ నుంచి వెదురుమూడి వెళ్ళే కొత్త కాలువ పూడికతీత పనులను గురువారం ఆయన ప్రారంభించారు. చింతలూరు నుంచి కి.మీ మేర కూలీలు పూడికను తొలగించారన్నారు. దశల వారీగా కాలువ వెంబడి వ్యర్థాలను తొలగించి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పశువుల మందుల పంపిణీ

పెదపళ్లలోఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. వెటర్నరీ ఎడి ఎల్.అనిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్యశిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు చేశారు. పాడి రైతులకు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి ఉచిత పశువుల మందులను అందజేశారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఆర్థిక సాయం అదందిస్తున్న సంఘం నాయకులు

నగర పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మీ గణపతి వస్త్ర వ్యా పార సంఘానికి చెందిన కేశనకుర్తి గురుబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు శ్రీ లక్ష్మి గణపతి వస్త్ర వ్యాపార సంఘం సమకూర్చిన రూ.50వేల నగదును గురువారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకటేశ్వర రావు చేతులు మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతుడి కుటుంబానికి సంఘం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి చింతక్రింద రామకృష్ణ, వస్త్రాల సూర్యనారాయణ, బాబి, తాళ్ళ విశ్వేశ్వరరావు, నూకల మణి, వీళ్ళ చలపతి, పాబోలు కుమార్, కుసునూరి లక్ష్మణుడు, పట్ట కష్ణ, శ్రీకాంత్(టైలర్), మోహన్(కచ్చిన్ టైలర్), సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా లోకేష్ పుట్టినరోజు

రామచంద్రపురంలో దుస్తులు పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి - యంత్రాంగం

మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును గురువారం శనివారం జిల్లా ఆ పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించారు.

రామచంద్రపురం: మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు పురస్కరించుకొని 200 మంది వికలాంగులకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. పట్టణంలోనే లయన్స్ క్లబ్ కళ్యాణమండపంలో గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండగండి గ్రామానికి చెందిన సిహెచ్ వివిఎస్..చౌదరి సౌజన్యంతో వస్త్రాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా అంద చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన లోకేష్ పుట్టినరోజు కేకును మంత్రి కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం:** ఎంఎల్ఎ అయితాబత్తుల అనందరావు ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన వేడుకల్లో పలువురు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, వాసంశెట్టి చినబాబు తదితరులు పాల్గొన్నారు. మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు చెరుకురు సాయిరాం ఆధ్వర్యంలో నల్లమిల్లిలో చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ అనందరావు టిడిపి నాయకులు మెట్ల రమణబాబు, తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** లోకేష్ పుట్టినరోజు వేడుకలను మండపేట పట్టణ టిడిపి కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. **ఆత్రేయపురం:** లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బండారు సంజీవ్ వాడపల్లి వేంకటేశ్వర స్వామి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. **అయినవిల్లి:** లోకేష్ పుట్టినరోజు వేడుకలు మండలం లో నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు చుట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం అయినవిల్లి లంకలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ జడ్‌పి చైర్మన్ నామన రాంబాబు, మాజీ టిటిడి మెంబర్ డొక్కా నాథ్ బాబు, క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర సభ్యుడు సయ్యపురాజు సత్తిబాబు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** స్థానికసెంటర్లో మండల టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు, పెదపట్నం లంక సర్పంచ్ సుందరనీడి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దాట్ల పధ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న అమలాపురం ఎంఎల్ఎ ఆనందరావు

అంబాజీపేట సెంటర్‌లో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుత్తులు సాయి, చెల్లి అశోక్, గోలకోటి దొరబాబు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** స్థానిక నాలుగు రోడ్ల సెంటర్‌లో మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు డి.శ్రీనురాజు, గూడాల ఫణి ల ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పి.గన్నవరం నియోజవర్గ కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షులు గణపతి వీర రాఘవులు, శెట్టిబలిజ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మాచవరం టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు దొమ్మేటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** స్థానిక క్యాంపు కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, చిలువూరి సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కోనసీమ క్రీడోత్సవాలు

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు గురువారం కోనసీమ క్రీడోత్సవాలు ఆటలతో ఆరోగ్యం ముగింపు సభలో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో 7,8,9 తరగతుల చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కోనసీమ క్రీడోత్సవాలు ఆటలతో ఆరోగ్యం కార్య క్రమం మరపురాని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చిన్నతనం నుంచి 9వ తరగతి వరకు మాత్రమే శరీరాకతిని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిం చుకునే మెండుగా అవకాశాలు ఉంటాయన్నారు. ఆ దిశగా ఈ యొక్క ఉత్స వాలకు నాంది పలకడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడల పట్ల మక్కువ చూపాలని తెలి పారు. విద్యాశాఖ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సమన్వ యంతో ఈ క్రీడలను నిర్వహించు కోవడం సంతోషదాయకమన్నారు జిల్లా ఎస్పి బి.కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల కన్న కలలు నెరవేర్చుకునేందుకు ఈ క్రీడ ఉత్స వాలు చక్కటి వేదికగా నిలిచాయన్నారు. జెసి టి. నిషాంతి మాట్లాడుతూ చిన్ననాటి నుండి క్రీడలు ద్వారా ప్రోత్సహిస్తే మాన సిక ఉల్లాసం మరియు శారీరక దారుధ్యానికి మెరుగైన అవకాశాలు ఉంటా యన్నారు. స్థానిక ఆర్‌డిఒ కె.మాధవి మాట్లా డుతూ విద్యతో పాటుగా క్రీడలను ప్రోత్సహించే రీతిలో కోనసీమ క్రీడ ఉత్సవాలు సాంస్కృతిని ప్రతి ఏడాది కొనసాగించా లని ఆకాంక్షించారు. రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ కలెక్టర్ మంచి విజన్ తో తగినటువంటి క్రీడలను నిర్వహించడం అభినంద నీయమన్నారు. క్రీడల ద్వారా తన కుమా రుడు సాయి రాజ్ సాత్విక్ ప్రముఖ క్రీడాకారుడుగా రాణించడం గర్వకారణమన్నారు. డిఇఒ షేక్ సలీం బాషా మాట్లాడుతూ కలెక్టర్ ప్రత్యేక చొరవతో క్రీడోత్స వాలను విజయవంతం చేశామన్నారు. క్రీడల ద్వారా రెండు రోజులుపాటు 7, 8, 9 తరగతులకు చెందిన విద్యార్థులు శారీరక మానసిక ఉల్లా సాన్ని పొందడంతో పాటుగా పోటీతత్వాన్ని అలవర్చుకున్నారని అన్నారు. ఉత్సవాలు ఒక రాష్ట్రస్థాయి ఈవెంట్‌గా నిర్వహించాలనే సంక ల్పంతో కలెక్టర్ యూనిఫామ్, క్రీడాపరికరాలు వసతి భోజన ఏర్పాట్లు చేసి అందరి మన్ననలు చూరగొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు సురేష్ కుమార్, ఆర్‌డిఒలు డి.అఖిల, పి.శ్రీకర్ డిఎస్ఒ జివిఎస్.సుబ్రహ్మణ్యం, పిఇటిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్, జెసి, జిల్లా ఎస్పి

నేరాలు ఘోరాలు

గ్రావెల్ ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చందుర్తిలో గ్రామ శివారున పోలవరం పుష్కర కాలువ గట్టు నుంచి అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ట్రాక్టర్‌ను గురువారం గ్రామ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గొల్లప్రోలు పోలీసులకు అప్పగించారు, ట్రాక్టర్ డ్రైవర్ వాసంశెట్టి శ్రీనుపై ఎస్ఐ ఎన్.రామకష్ణ కేసు నమోదు చేశారు.

జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ముగింపు

ప్రజాశక్తి - యానాం

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ పోలీస్ శాఖ సహకారంతో ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఆఖరి రోజు చిన్నా సెంటర్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాలంటీర్లకు ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు ద్వారా సర్టిఫికెట్స్ అందించామన్నారు.

ఉపాధ్యాయ దంపతులు గంగరాజు, నీలిమ

ఢిల్లీ గణతంత్ర వేడుకలకు ఉపాధ్యాయ దంపతులకు ఆహ్వానం

ప్రజాశక్తి -యానాం

యానాం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ దంపతులు కామాడి గంగరాజు, నీలిమలకు న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం అందింది. యానాంలోని మెట్టకూరులో తమ ఇంటిపై, యానాం విద్యుత్ శాఖ ప్రోత్సాహంతో రూ.2,25,000 (రూ.78,000 సబ్సిడీ) పెట్టుబడితో పిఎం సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన' స్కీమ్ ద్వారా 3 కెవి రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడంతో ఈ అవకాశం వచ్చింది.

అత్తానికి 46 అరటి పండ్లు

ప్రజాశక్తి - కడియం

మండలంలోని వేమగిరి నెంబర్-1 ప్రాథమిక పాఠశాలలో బడితోటలో భాగంగా అరటిమొక్కలను పెంచారు.అందులో అరటి గెలలు కోయగా వాటిలో ఒక్కో అత్తానికి 40 నుండి 46 అరటి పండ్లు కాశాయి. ప్రకృతి సాగులో భాగంగా దీన్ని పండిచామని హెచ్ఎం కె.జయరాజు తెలిపారు. అరటి గెలలు మరింత ముగ్గిన తరువాత పిల్లలకు అందిస్తామన్నారు.

సీతానగరంలో డిఎల్‌పిఒ పర్యటన

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం గ్రామంలో డిఎల్‌పిఒ నాగలత గురువారం పర్యటించారు. పంచాయతీ పరిధిలోని చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. పారిశుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శితో సమీక్షించారు. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. ప్రతి రోజూ సమయ పాలన పాటించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో చెత్తా చెదారం లేకుండా ప్రత్యే శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఇంటి, కొళాయి పన్నులను నూరుశాతం వసూలు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి-కరప

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంఇఒలు కెబి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో బాలల లైంగిక వేధింపులపై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ హెచ్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఇఒ కృష్ణవేణి మాట్లాడుతూ బడికి వెళుతున్న బాలలు లైంగిక వేధింపులకు గురికాకుండా ఉండేందుకు ప్రైవేట్ శరీర భాగాలు, భద్రతా నియమాలు, సురక్షితమైన స్పర్శ, అను సురక్షిత స్పర్శ వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. 12 ఏళ్ల లోపు బాల బాలికలు వేధింపుల నుంచి రక్షించుకునేందుకు 1098 నెంబర్‌కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చున్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు ఓరుగంటి నందీశ్వరుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని భారత రాజ్యాంగ పరిధికి లోబడి ప్రభుత్వాలు ప్రజలకు పాలన అందించాలని అన్నారు. నేటి విద్యార్థిని విద్యార్థులు భారత రాజ్యాంగం కోసం పౌర విధులు హక్కులు వాటికోసం అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్‌ఛార్జి హెచ్ఎం డి.వీరాస్వామి, అధ్యాపకులు వై.వీరభద్రం పాల్గొన్నారు.

అంతర్వేది ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవాల ఫిబ్రవరి 4 నుంచి 13వ తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జిల్లా స్థాయి అధికారులకు సూచిం చారు గురువారం స్థానిక కలెక్టరేట్ నందు అంత ర్వేది ఉత్సవాల నిర్వహ ణపై రెండవ దఫా సమా వేశాన్ని జిల్లా స్థాయి అధి కారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమ న్వయంతో పనిచేసేలా ఇప్పటి నుంచే సమాయ త్తం కావాలన్నారు. ము ఖ్యంగా పారిశుధ్యం, తాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, రవాణా, యాత్రికులు దర్శనం తదితర ఏర్పాట్ల లో ఎలాంటి లోపాలు లే కుండా చూడాలన్నారు. మెరైన్ సివిల్ పోలీసులు సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాన ఈవెంట్లు సందర్భంలో మరింత అప్రమత్తంగా వ్యవహరిం చాల్సిన ఆవశ్యకతఉందన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఇ యాత్రికుల సౌకర్యార్థం మార్గ నిర్దేశం చేసే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి తూనికలు కొలతలు అధికారి, ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు సమన్వయంతో ఉత్సవాలలో ఏర్పాటు చేసే దుకాణాలలో కల్తీ పదార్థాలు తూనికలు కొలతలపై నిఘా ఉం చాలని ఆదేశించారు. దేవస్థానం లో యాత్రికుల సందర్శన మార్గాలు వివిధ వసతులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మ్యాప్ ద్వారా ఆయన తిలకించారు. ప్రతిరోజూ ఉత్సవ ఈవెంట్లు నిర్వహించిన తీరు వివరాలను ఆర్‌డిఒ కె.మాధవి సాయంత్రం నాలుగు గంటలకు మీడియాకు వివరి స్తారన్నారు. జెసి టి.నిషాంతి మాట్లాడుతూ కల్యా ణోత్సవం ఏర్పాట్లను కొత్తపేట ఆర్డిఒ పర్యవే క్షించాలన్నారు. దేవస్థానం వద్ద కమాండ్ కంట్రోల్ రూమ్ ను రామచంద్రపరం ఆర్‌డిఒ పర్యవేక్షి స్తారన్నారు. జిల్లా ఎస్పి బి.కష్ణారావు మాట్లాడుతూ అధికారులు ఉత్సవ నిర్వ హణ తీరుపట్ల తమకున్న సందేహాలను ముందుగా నే నివృత్తి చేసుకొని పూర్తి సమన్వయంతో ఉత్స వాలను విజయవం తం చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌డిఒలు పి. శ్రీకర్, డి.అఖిల, కె.మాధవి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

25న రైతుబజార్ పున:ప్రారంభం

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న రైతు బజార్‌ను ఈ నెల 25న స్థానిక ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు వారి చేతుల మీదుగా పున్ణ ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలి పారు. గురువారం స్థానిక రైతు బజార్ ను ఆయన సందర్శించి సౌకర్యాల కల్పన, షాపులు ఏర్పాటు పున్ణప్రారంభానికి సన్నద్ధత అంశాలను రికార్డుల ఆధా రంగా పరిశీలించి అధికా రులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల క్రితం వివిధ కారణాలతో మూతపడిన ఈ రైతుబజార్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో రావుల పాలెం ఆత్రేయపురం, కొత్తపేట, ముమ్మిడివరం అయినవిల్లి, పి.గన్నవరం తదితర 8 మండలాలలో కూరగాయలు సాగు జరుగుతోందని ఆయా మండలాల నుంచి కూరగాయలు పండించే 55 మంది రైతులే రైతు బజార్లో 55 షాపులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. అదే విధంగా 15 షాపులు చేపలు, మూడు షాపులు చికెన్, మటన్ మాంసాహారం విక్రయాలు కొరకు కేటాయించామన్నారు. అలాగే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులైన పచ్చళ్ళు తదితర స్వయం ఉత్పత్తుల విక్రయాలకు షాపులు కేటాయించామన్నారు. అద్దె చెల్లింపు ప్రాతిపదికన రెండు కిరాణా దుకాణాలు కూడా రైతు బజార్ నందు ఏర్పాటు చేస్తామన్నారు. విక్రయాలు నిర్వహించే వారికి మార్కెటింగ్ శాఖ ఎస్టేట్ అధికారి వారి ద్వారా గుర్తింపు కార్డులు జారీచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధవి, డిఆర్‌డిఎ పీడీ శివశంకర్ ప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ, డిఎస్ఒ ఎ.ఉదయ భాస్కర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కె.విశాలాక్షి, జిల్లా సహకార అధికారి ఎస్.మురళీకృష్ణ, కూరగాయల సాగు చేసే రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - రావులపాలెం

మండల పరిధి పొడగట్లపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ప్రారంభించారు. సర్పంచ్ గంధం దేవి అధ్యక్షతన జరిగిన అభివద్ధి కార్యక్రమాల్లో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టం ద్వారా మంజూరైన 4 గోకులం షెడ్డులు, రూ.16 లక్షల తో నిర్మించిన సిసి రోడ్డును ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు,కార్యదర్శి శుభాకర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో వికలాంగ పింఛన్ల తనిఖీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం వికలాంగ పింఛన్ల తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.15 వేలు పొందుతున్న 32 మంది ఇంటికి ప్రత్యేక వైద్య బృందం సందర్శించింది. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డి.సువర్చలాదేవి, డి.సాయి కిషోర్ నేతృత్వంలో ప్రత్యేక వైద్య బృంద సభ్యులు ఎన్.అశోక్, సిబివి సారధి తదితరులు వికలాంగ ఖచ్చితత్వాన్ని పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. పెదపళ్ల పిహెచ్‌సి పరిధిలో 11 మంది వికలాంగులకు గాను 10 మందికి, చొప్పెల్ల పిహెచ్‌సీ పరిధిలో 22 మందికి గాను 12 మందికి పరీక్షలు నిర్వహించారు. మిగిలిన వికలాంగులకు ఈనెల 27న వికలాంగ పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్య బృందం తెలిపింది.

ఓటర్స్ డే ఉత్సవాలను జయప్రదం చేయాలి

ఆత్రేయపురం: ఈనెల 25న నిర్వహించే 15వ నేషనల్ ఓటర్స్‌డే ఉత్సవాలను సిబ్బంది అంత సమన్వయంతో పని చేసి జయప్రదం చేయాలని తహశీల్దార్ టి.రాజేశ్వరరావు అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఒలతో సమావేశం నిర్వహించారు. నేషనల్ ఓటర్స్ డే ఉత్సవాలు నిర్వహించుటకు సిబ్బందితో సమర్పించి పలు సూచనలు ఇచ్చారు 25న ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించడం, గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం, ఆత్రేయపురం మహాత్మా గాంధీ ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు.

ప్రణాళికాబద్ధంగా రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను కమిషనరు కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం నగరంలోని దానవాయిపేట రోడ్డు, గోరక్షణపేట నుంచి ఎవి.అప్పారావు రోడ్డులకు సంబంధించిన రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లను పట్టణ ప్రణాళికా విభాగము అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రోడ్ల విస్తరణ కోసం స్థలాన్ని స్వచ్ఛందంగా ఇచ్చిన వారికి టిడిఆర్‌లు ఇస్తామని తెలిపారు. దానవాయిపేట జాగృతి బ్లడ్ బ్యాంకు రోడ్లలో టిడిఆర్ కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోరుకొండ రోడ్, ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్ విస్తరణ కార్యక్రమం చేపడుతున్నామని, వారికి కూడా టిడిఆర్‌లు ఇస్తామని తెలిపారు. 2027 సంవత్సరములో జరుగనున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని నగరాభివృద్ధితో పాటు రోడ్ల విస్తరణకు కూడా సమగ్రమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా రోడ్ డెవలప్ మెంటు ప్లానులను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రధాన రహదారులతో పాటు దానవాయిపేట, ప్రకాష్ నగర్ వంటి ప్రాంతాల్లో అంతర్గత రహదారులను కూడా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తామని తెలిపారు. ఆయన వెంట సిటీ ప్లానరు కోటయ్య, డిప్యూటీ సిటీ ప్లానరు సత్యనారాయణరాజు, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి 'తలారి' పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లపూడి

పితృ వియోగంతో బాధపడుతున్న తాడిపూడి సర్పంచ్ నామా శ్రీనివాస్ కుటుంబాన్ని వైసిపి కొవ్వూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ తలారి వెంకట్రావు గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సాను భూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, యాళ్ల బాబూరావు, సర్పంచ్‌లు డాక్టర్ గండి రాంబాబు, కెపి రామారావు, వైసిపి నాయకులు ఉన్నారు.

పలు చోట్ల ఉచిత వైద్య పరీక్షలు

కలవచర్లలో ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - యంత్రాంగం

పలుచోట్ల గురువారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రోగులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు.

ఆలమూరు: మండలంలోని కలవచర్లలో పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఒఎన్‌జిసి రాజమహేంద్ర వరం అసెట్ వారి సహకారంతో అనుగ్రహ దృష్టిదాన్ సమస్థ (ఢిల్లీ) ఆధ్వర్యంలో వేమగిరి డివైన్ ఐ ఫౌండేషన్, పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వడ్డి వెంకన్న, ఒఎన్‌జిసి సిబ్బంది కలిసి ప్రారంభించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 255 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా 125 కళ్ళజోళ్ళు, మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. 30 మంది రోగులను కంటి ఆపరేషన్స్‌కు ఎంపిక చేసి ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో తరలించారు. కార్యక్రమంలో బి.ఆదిత్యా, పాల్ సింగ్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సంజయ్, ఎన్.చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** అంగరలో 22 మందికి గురువారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ ప్రత్యేక బ్లాక్ నందు గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రికి చెందిన కార్డియాలజిస్ట్ డాక్టర్ జి. సన్యాసి పాత్రుడు పలు వ్యాధులకు సంబంధించి 22 మంది రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో అంగర వైద్యాధికారి డాక్టర్ పిఎన్ఎస్ డి.రత్న కుమారి, ఎంపిహెచ్ఇఒ జె.మలి కార్జునుడు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ప్రతీ మంగళవారం ఉదయం దంత వైద్య నిపుణులు, ప్రతీ గురువారం కంటి వైద్య నిపుణులు, కార్డియాలజిస్టు వైద్య నిపుణులు, ప్రతీ శుక్రవారం మధ్యాహ్నం ఆర్థోపెడిక్ వైద్య నిపుణుల వైద్య సేవలు అందిస్తారన్నారు. **ఉప్పలగుప్తం**: పుట్టపర్తి సత్యసాయి బాబా 100 వ జయంతి సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గొల్లవిల్లి మెయిన్ ఎంపిపి పాఠశాల విద్యార్థులకు ఇఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ జి. ప్రభాకరరావు, డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.కళ్యాణ్ లు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో గొల్లవిల్లి శ్రీ సత్యసాయి సేవాదళ్ కు చెందిన బద్రి సాయి, పేరా బత్తుల శ్రీనివాస్, వాలా రాజా, పేరాబత్తుల రాజా,వాకపల్లి శివరామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగరలో ఉచిత వైద్య పరీక్షలు

పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పాడి పశువుల ఆరోగ్యంపై రైతులు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించి పశు వైద్యుల సూచనలు సలహాలతో వాటిని సంరక్షించుకోవాలని సర్పంచ్ కుంచే బుల్లియ్య కోరారు. గోపవరంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ బుల్లియ్య ప్రారంభించి ఉచితంగా మందులు అందజేశారు. ఉప్పలగుప్తం ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు బి.నాగేశ్వరరావు పశు వైద్య శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పశువులకు టీకాలు వేసి నట్టల నివారణకు గర్భకోశ వ్యాధులకు మందులు అందజేశారు. ఆవులు, గేదెల్లో గర్భకోశ వ్యాధి చికిత్సపై అవగాహన కల్పించారు. పాడి రైతులు అయితాబత్తుల వెంకట కృష్ణారావు, ఆకుల వెంకటరమణ, నల్లావెంకన్న,పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోపవరంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ బుల్లియ్య

హెల్త్ వాకర్స్ క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

స్థానిక శ్రీకళ గ్రాండ్స్‌లో అన్నపూర్ణ మహిళ హెల్త్ వాకర్స్ నూతన క్లబ్ ప్రమాణ స్వీకారం 103వ నూతన గవర్నర్ సప్పా నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రభావతి చేతుల మీదుగా అన్నపూర్ణ క్లబ్ అధ్యక్షురాలు అడబాల సూర్య ప్రభకు మే డాలీన్ గ్రావెల్ అందజేశారు. ఈ సందర్భంగా సాయి సంజీవిని మహిళా క్లబ్ అధ్యక్షురాలు జల్లీ సుజాత జోనల్ ఛైర్ పర్సన్‌గా ఎన్నికై నూతనంగా ఏర్పడిన క్లబ్ అధ్యక్షురాలిని అభినందించారు.

అన్నపూర్ణ క్లబ్ అధ్యక్షురాలిగా ఎంపికైన సూర్య ప్రభ

పోషకాహార కిట్ల అందజేత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

టిబి బాధితులకు పోషకాహార కిట్లను గురువారం పంపిణీ చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రధానమంత్రి టిబి విముక్తి భారత్ కార్యక్రమం స్ఫూర్తితో నిక్షయా మిత్రా హోదాలో కలెక్టర్ పి.ప్రశాంతి ఒక బాలికను దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో క్షయను పారదో లేందుకు స్వచ్ఛందంగా "నిక్షయా మిత్రా" లుగా పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా టిబి బాధితులకు ప్రభుత్వం అందించే పోషణ పథకానికి మీ వంతు చేయూతనివ్వడం సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రధానమంత్రి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో నిక్షయా మిత్రులుగా అందరూ భాగస్వాముల వ్వాలన్నారు. టిబి నిర్మూలనకు మరింత మంది వ్యాపారవేత్తలు, అధికారులు , ప్రజలు ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. దత్తత తీసుకున్న వ్యక్తులు ఒక వ్యక్తి కోసం నెలకు రూ.700 చొప్పున ఆరు నెలల పాటు రూ.4200 ఆర్థిక సాయంతో పోషకాహారాన్ని కిట్ల రూపంలో అందిస్తామన్నారు. పోషక పదార్థాలతో పాటుగా వ్యాయామం చేయడం తప్పనిసరి అని కలెక్టరు తెలిపారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎస్.వసుంధర మాట్లాడుతూ రోగులకు పోషకాహార సహాయం వంటి ప్రత్యక్ష మద్దతును అందించడం కోసం ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆర్థిక సాయం అందించేవారు. బ్యాంకు ఖాతా నెంబరు 50100559027301,IFSC: HDFC0008068కు జమ చేయాలని కోరారు.

జెఎన్‌టియుకె అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేయాలని ఇన్‌ఛార్జి విసి కెవిఎస్.మురళీకృష్ణ సూచించారు. గురువారం జెఎన్‌టియుకె ప్రాంగణంలో 1970-1975 బ్యాచ్ ఇసిఇ విభాగం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి విసి ప్రొఫెసర్ కెవిఎస్.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరు కాగా, గౌరవ అతిథులుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రవీంద్రనాథ్, ఐక్యుఎసి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, లీగల్ అఫైర్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.బాలాజీ, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ బి. లీలాకుమారి పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు ఎకె.దీక్షిత్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా కె.రాజేశ్వరరావు అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి ఇతోధికంగా సహకరించి మరింత అభివద్ధి బాటలో పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. ఏ దేశంలో ఉన్నా తాము చదువుకున్న విద్యాసంస్థను గుర్తించుకుని విద్యార్థులకు తరగతులు, వర్క్‌షాప్, లెక్చర్లు ఇవ్వాలని సూచించారు.

రబీ సాగులో సస్యరక్షణ కీలకం

ప్రజాశక్తి- పెద్దాపురం

రబీ సీజన్‌లో పంటలను చీడపీడలు ఆశించకుండా సస్యరక్షణ పాటించటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎం.రామభద్ర రాజు అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులతో నిర్వహించిన 'శిక్షణ-సందర్శన' సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. దాళ్లాలో సాగు చేస్తున్న వరి, మొక్క జొన్న, అపరాలు, జీడి మామిడి పంటలపై సమగ్రమైన సస్య రక్షణ పద్ధతులు పాటించటం ద్వారా స్థిరమైన దిగుబడులు సాధించ వచ్చున్నారు. ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు, కాండం కుళ్లు తెగులు కొంత మేర ఆశించిందన్నారు. దాళ్లాలో సాగు చేస్తున్న వరి, మొక్క జొన్న, అపరాలు పంటలు ఆరోగ్యంగానే ఉన్నాయన్నారు.

మహారాజశ్రీ పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
H.M.O.P. No. 149/2022
Between:
చక్రవూరి శ్రీ రామభద్ర దీక్షితులు ...పిటిషనర్/రెస్పాండెంట్
మరియు
చక్రవూరి వెంకట నాగ పద్మావతి ...రెస్పాండెంట్/పిటిషనర్
టు:
రెస్పాండెంట్: శ్రీమతి చక్రవూరి వెంకట నాగ పద్మావతి, భర్త: చక్రవూరి శ్రీ రామభద్ర దీక్షతులు, C/0 వీరవల్లిపాలెం, అయినవిల్లి మండలం, తూ॥గో॥జిల్లా.
పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పై నంబరు పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2025 తేదీ** నాటికి వాయిదా అయి వున్నది. సదరు తేదీ నాడు మీరు స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10:30 ని॥లకు** హాజరై సంజాయిషీ తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున పిటిషన్ ను తీర్మానం చేయబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పోలిశెట్టి వెంకన్న నాయుడు
నరసాపురం — అడ్వకేట్
ది. 22-01-2025 — నరసాపురం
సెల్: 6300358646

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA
A ACF NO : 100 of 2024
Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) KAKINADA Branch, Represented by its Foreman / Branch Manager
...Disputant
AND
RAVULA MEHAR BABA & OTHERS
....Opponents
OPP-1: RAVULA MEHAR BABA, S/O. R.V.SURYA RAO, HINDU, AGED 46 YEARS, LIC AGENT, D.NO. 2-9-19, SAI NAGAR, RAMAROPETA, PEDDAPURAM, KAKINADA DIST.,
OPP-4: ELUBANDI VEERABABU, S/O. E.V.RAMANA, HINDU, AGED 39 YEARS, PROP: M/S. SRI KARISHNA ENGINEERING WORKS, PEDDAPURAM, R/O. D.NO. 19-1-398, SUDHA COLONY, PEDDAPURAM, KAKINADA DIST.,
పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 70,787/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ మరియు 4వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 07-02-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 07-02-2025 ఉదయం గం॥ 11:00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
BY ORDERED OF DEPUTY REGISTRAR OF CHITS, KAKINADA

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
I.A. No. 194/2024
O.S. No. 21/2021
Between:
కర్రి వీర రాఘవేంద్రమ్మ & అదర్స్ *-పిటీషనర్సు/ D3 to D6*
మరియు
ముమ్మిడి దుర్గరాజు & అనదర్ *-రెస్పాండెంట్సు/వాది*
రెస్పాండెంటు-2/ 1వ ప్రతివాది:
జట్టి సత్యవతి, W/o. (లేటు) త్రిమూర్తులు, 48 సం॥లు, డో.నెం. 1-5-45, కొండయ్యపాలెం, కాకినాడ.
పై నెంబరు దావాలో I.A. No. 194/2024 లో పిటీషనర్సు మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా తప్పించుకొనుచున్నారు. శ్రీ కోర్టు వారి పత్రికా ప్రకటన ద్వారా మీకు పై దావాలో I.A. No. 194/2024 నోటీసులు అమలు జరుపుటకు ఆర్డరు యిచ్చినందున, పై నంబరు పిటీషను **ది. 05-2-2025వ తేదీన** వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, లేదా మీ న్యాయవాది ద్వారా గాని సదరు తేదీన **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున సదరు పిటీషను విచారించి అవసరమైన ఆదేశాలను జారీ చేయుదురని ఈ నోటీసు ద్వారా మీకు తెలియచేయడమైనది.
డి.ఎల్.నరసింహారావు
ఎస్(డి) ఉమాదేవి
అడ్వకేట్సు, కాకినాడ
సెల్: 98484 0332

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA
A ACF NO : 113 of 2024
Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), KAKINADA Branch, Represented by its Foreman /Branch Manager
...Disputant
AND
BOLLI SARASWATHI & OTHERS
....Opponents
OPP-1: BOLLU SARASWATHI, W/O. B.RAVI, HINDU, AGED 58 YEARS, R/O. D.NO: 1-253, CHEDIGA, INDRAPALEM, KAKINADA DIST.,
OPP-2: BOLLU RAVI, S/O. B.NARAYANAMURTHY, HINDU, AGED 62 YEARS, MULTI TASKING STAFF (RETIRED), HEAD POST OFFICE, KAKINADA., R/O. D.NO:1-253,CHEDIGA, INDRAPALEM, KAKINADA DIST.,
OPP-4: RACHAKONDA VEERA VENKATA NAGA KISHORE, S/O. R.NAGESWARA RAO, HINDU, AGED 44 YEARS, LAB TECHNICIAN, AREA HOSPITAL, AMALAPURAM, DR. BR.AMBEDKAR KONASEEMA DIST., R/O. D.NO: 1-3-44/3/4/20, VIDYUTH NAGAR, AMALAPURM, DR. BR.AMBEDKAR KONASEEMA DIST.,
పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 9,745/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ, 2వ మరియు 4వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 07-02-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 07-02-2025 ఉదయం గం॥ 11:00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
BY ORDERED OF DEPUTY REGISTRAR OF CHITS, KAKINADA

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 1492/2024 in
A.S.S.R. No. 7877/2024
Between:
Nune Chandravathi, W/o. Ramachandra Rao, Hindu, aged 58 years, Cultivation, R/o. D.No. 3-352, Spinning Mill Colony-2, Lalacheruvu, Rajanagaram Mandal, East Godavari District.
...Appellant/ Plaintiff
AND
Kodamanchili Siva Prasad and Others
...Respondents/ Defendants
3: Burri Lakshmi, W/o. late Nageswara Rao, Hindu, aged 85 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.
4: Burri Sukumari, D/o. late Nageswara Rao, Hindu, aged 50 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.
5: Burri Anasuya, D/o. late Nageswara Rao, Hindu, aged 50 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.
6: Burri Santhi, D/o. late Nageswara Rao, Hindu, aged 46 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.
7: Burri Syrya Kumari, W/o. late Satti Babu, Hindu, aged 55 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.
...3, 4, 5, 6, 7 Respondents/ Defendants
పై నెంబరు పిటిషన్‌లో 3, 4, 5, 6, 7 రెస్పాండెంట్లు/ డిఫెండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 31-01-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి — **దాసరి అమ్ములు**
22-01-2025 — అడ్వకేట్, రాజమండ్రి